


# ద్వేషభూషణరావు

షణ్ముఖశ్రీ

ఎవరికి వారు హడావిడి పడిపోతున్నారు. ఆఫీసుకు అప్పుడే వచ్చిన నాకు విషయం అర్థంకాక వాళ్ళవైపు చూశాను. వాళ్ళల్లో రామనాథం అనే ఒకతను నా దగ్గరకు పరుగున వచ్చాడు. అతను కూడా నాలాగే ఓ గుమాస్తా.

"మీకు తెలీదా? మన నాగభూషణరావుగార్కి హార్ట్ ఎటాక్ వచ్చిందట. హాస్పిటల్లో చేర్పించారట," అన్నాడు వస్తూనే వేగంగా రామనాథం.

"ఏదీ మన హెడ్‌క్లర్క్ నాగభూషణరావుకా?" సందేహంగా చూశాను.

"అవునండీ ఆయనకే, మన ద్వేషభూషణరావుకే!" నవ్వుతూ అన్నాడు.

"ఇవాళ ఎవర్నిచూసి ద్వేషించాడో!" అనుకున్నాను మనసులో.

'ఇప్పుడెలా ఉందిట?" అడిగాను.

"వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్ళినందున ప్రాణభయం తప్పిందట. ఏ కొంచెం ఆలస్యం చేసినా అయిపోయేవాడట," అన్నాడు రామనాథం, తన సీట్లోకి వెళ్తూ.

నేనే సీనియర్ని అయినందున, ఆ వేళ నాగభూషణరావు రానందున ఆయన సీట్లోకి వెళ్ళి కూర్చున్నాను. పని భారం పెరిగినా, నాకానాడు పని చేయబుద్ధికాలేదు. దాదాపుగా పనంతా పెండింగ్‌లోనే పెట్టి, సాయంత్రం అయిదు గంటలు కాగానే నాగభూషణరావుగార్ని చూసేందుకు హాస్పిటల్‌కు బయల్దేరాను. నాకు రాబోయే ఇంక్రిమెంట్లు, ప్రమోషన్‌లూ ఆయన మీదనే ఆధారపడి ఉన్నాయి కదా! మరి.

* * *

జనానికి భోజనానికి మించిన వరం లేదు. అందులోనూ నాగభూషణరావు వంటి వారికైతే నట్టింటి భోజనంకన్నా నడివీధిలోని కలహభోజనం కమ్మగా ఉంటుంది. ఆఫీసుకొచ్చింది మొదలు ఆఫీసు విడిచి వెళ్ళేదాకా ఇదేతంతు. ఈ రకంగా వాళ్ళమీదున్న ద్వేషాన్ని తీర్చుకుంటూ ఉంటాడు. ఇతరులు పచ్చగా ఉన్నా, తనకన్నా మేధావులుగా ఉన్నా, ఇస్త్రీ దుస్తులు ధరించినా, వాళ్ళ పెళ్ళాలు చాలా అందంగా ఉన్నా, ఎవరైనా ప్రేమవివాహాలు చేసుకుంటున్నా ఏమాత్రం సహించలేడు. అంతేకాదు అటువంటి వాళ్ళ సెలవుల విషయంలోనూ, ఇంక్రిమెంట్లు ప్రమోషన్ల విషయంలోనూ చాలా మడతపేచీలు పెట్టి మంచినీళ్ళు తాగిస్తాడు. పరమద్వేషి. అందుకే అందరూ ఆయన్ను ద్వేషభూషణరావుగా భావించి, ఆయన పరోక్షంలో తిట్లవర్షం కురిపిస్తుంటారు, ఆయన బాధల్ని భరించలేని వాళ్ళు. విచిత్రం ఏమంటే ఆఫీసులో యుద్ధకాండ ఎవరిమధ్య నడిచినా, దాని తాలూకు ఇరువైపుల వారూ, ఈ ద్వేషభూషణరావు మధ్యవర్తిత్వాన్నే కోరుతుంటారు, కలహకారకుడు అతనేనని




ఒకోసారి అనిపిస్తుంది. నిజంగా ఆడవాళ్ళకి ఎంత ఓర్పు అని. అందుకే భూదేవితో పోలుస్తారు కావచ్చు. కాని ఒకోసారి భూదేవి కూడా ఓర్పు నశించి భూకంపం లాంటి వాటిని సృష్టిస్తుంది. అలాగే స్త్రీ కూడా ఓర్పు కోల్పోతే...

ఈ క్రింది వాస్తవ సంఘటనే అందుకు నిదర్శనం.

ఉప్పల్ లక్ష్మీనారాయణ నగర్‌లో నివసిస్తున్న ఉమాశెట్టి (35 సంవత్సరాలు) చిత్తు కాగితాల దుకాణంలో హమాలిగా పనిచేస్తాడు. వచ్చిన

## శ్రుతి మించి...

డబ్బుతో తాగుతూ మళ్ళీ డబ్బు కావాలని భార్యతో అతను తరచూ గొడవ పడేవాడు. గత ఫిబ్రవరి నెల ఆదివారం రాత్రి 23.2.2003 డబ్బు ఇవ్వలేదని (ఎందుకనుకున్నారా? తాగడానికి) భార్యతో గొడవపడిన అతడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. (పీడా విరగడయింది). భార్య కూడా విసిగి ఛస్తే చావమని అనుకుందేమో! లేకపోతే ఏంటి చెప్పండి. తాగుడుకి డబ్బు ఇవ్వలేదని, జూదానికి డబ్బు ఇవ్వలేదని, వ్యభిచారానికి డబ్బు ఇవ్వలేదని ఛస్తానని భార్యని బెదిరించడం ఏంటండి? అసహ్యంగా. ఇది మగాడి దురాగతానికి పరాకాష్ఠ కదండి. అందుకే ఛస్తే చావు అందేమో. ప్రాణం విసిగితే ఏం



చేస్తుందండి. భూమాతకున్నంత ఓర్పు స్త్రీకి ఉంటే ఉండొచ్చుకానీ, అప్పుడప్పుడు భూమి కూడా నెర్రెలు తీస్తుంది. కదండీ... మరి... స్త్రీ మాత్రం ... ❀

తెలుసుకోలేక. ఆ విషయంలో మాత్రం తగు జాగ్రత్తలు తీసుకుంటాడు. అదే ఆయనలోని ప్రత్యేకత. అందువలననే ఆయన్ను అందరూ ద్వేషభూషణరావుగానే భావిస్తుంటారు. వాళ్ళ మీదున్న ద్వేషం కారణంగానే ఇటువంటి కలహాలు సృష్టిస్తుంటాడని వాళ్ళకు తెలియదు. తను మాత్రమే బాగుండాలనీ, ఇతరులెవరూ బాగుండ కూడదనీ, ఇంట్లోని అన్నిదేవుళ్ళ పటాలకూ దణ్ణాలుపెట్టుకొని మరీ ఆఫీసుకొస్తాడు.

* * *

ఆనాడు సోమవారం. దాదాపు అందరి తలలూ షోకైన క్రాఫింగ్‌లతో నున్నని గడ్డాలతో నిగనిగలాడుతున్నయ్. రావు కూడా సెంట్ కొట్టుకొని, షోగ్గా తయారై వచ్చాడు ఆఫీసుకి. బల్లమీద ఫైల్సు దొంతర ముందు కూర్చుని ఆనాడు తనకన్నా ఎక్కువ దర్జాగా వచ్చినవాడెవడా అని అందరినీ తేరిపార చూడసాగాడు. అతని దృష్టి భానుమూర్తి మీద పడింది. అంతే అప్పుడే పెన్నులో ఇంకు పోసుకుంటున్న భానుమూర్తి షర్టుపైనా ఇంకంతా పడింది. అదేసమయంలో అతనికి కొంచెం ఇవతలగా కూర్చున్న కంప్యూటర్ ఆపరేటర్ భైరవి అతణ్ణి చూసి జాలిపడి "అరెరే తెల్లషర్టు కాస్తా పాడయిందే! ఎవరి కళ్ళు పడ్డాయో ఏమో" అంది. అది విన్న భూషణరావుకు ఒళ్ళు మండి, తప్పదు ఇవాళ వీళ్ళిద్దరికీ కలహం సృష్టించాల్సిందేనని నిర్ణయించాడు.

రావు అదృష్టానికి తోడు మేనేజర్ లీవులో ఉన్నాడు. అందువలన ఆఫీసులో ఇంకొంచెం స్వేచ్ఛగా చలాయించే అవకాశం కలిగింది. ఏమైనా ఈ సదవకాశాన్ని జారవిడుచుకోకూడదను కున్నాడు. ఇంతలో చిరుజల్లులా చిరునవ్వులు వినిపించాయి. ఫైళ్ళ దొంతరలమధ్య సందులలోంచి అటువైపు చూశాడు. భైరవీ, భానుమూర్తి ఒకరినొకరూ చూసుకుంటూ, చేతులు తిప్పుకుంటూ, ఏవేవో మాట్లాడుకుంటూ, నవ్వుకుంటున్నారు. ఆ దృశ్యాన్ని చూడగానే రావుకు ఒళ్ళు మండిపోయి ద్వేషభూషణరావుగా మారిపోయాడు. వాళ్ళ అన్యోన్యతా సంభాషణను సహించలేకపోయాడు. వెంటనే తన లంచ్ బ్యాగ్‌లోంచి చిన్న అద్దాన్ని తీసుకొని, పీక్కు పోయిన తన ముఖాన్ని చూసుకొని నేటి కొత్తతరం హీరోలకు ఏమాత్రం తీసిపోనని అనుకున్నాడు. లోలోన ముసిముసినవ్వులు నవ్వుకున్నాడు. ఆ భానుమూర్తికన్నా తను ఎందులోనూ తక్కువ కాననుకున్నాడు. అలాంటప్పుడు ఆ భైరవి తనతో మాట్లాడాల్సిన అవసరం కలిగినప్పుడు కూడా ముక్తసరిగా మాట్లాడి ముభావంగా వెళ్తుందెం దుకని. పైగా తను హెడ్‌క్లర్కు కూడాను. ఏమిటా భానుమూర్తిగాడి బోడి గొప్ప. ఆలోచించి, ఆలోచించి, బుర్ర వేడెక్కిపోయింది. కాస్త రిలాక్స్‌గా బయటకు వెళ్ళి కాఫీ సేవించి వద్దామనిపించింది. సీటులోంచి లేచి బయటకు వెళ్ళాడు నాగభూషణరావు.

* * *

నాగభూషణరావు ఇద్దరు పిల్లల తండ్రయినా, పెళ్ళికాని నవయువకుడిలా ఉండాలని తాపత్రయపడుతుంటాడు. ఈ రోజుల్లో ఇలాంటివాళ్ళ సంఖ్య ఏమాత్రం తక్కువ లేదు. అందంగా కనిపించాలన్న ఆరాటంలో తరచూ బ్యూటీ పార్లర్‌కు కూడా పోయి వస్తుంటాడు. అతణ్ణి చూసిన ప్రతి ఆడపిల్లా, లేదా ఆడది తన వల్లోపడి తీరుతుందని అనుక్షణం అనుకుంటూ ఆనందిస్తుంటాడు. ఆడపాదడపా తన పెద్ద జుట్టున్న క్రాపును పెద్ద చెక్క దువ్వెనతో చిక్కు తీసుకొని, రకరకాల వంకరలు తప్పి మరీ దువ్వుకుంటాడు. పెళ్ళికాని యువకుల్ని ముఖ్యంగా తనకు పోటీ అనుకున్న యువకుల్ని చూస్తే చెప్పలేనంతగా ద్వేషభూషణరావైపోతాడు. వాళ్ళే తన విలాసజీవితానికి అడ్డువస్తున్నారని అపోహపడుతుంటాడు. ఆఫీసులోని ఆడ స్టాఫ్‌లోకల్లా అందమైనఅమ్మాయి భైరవి. మంచి పర్సానాలిటీ, చిలిపి చూపు, వలపు నవ్వు, ఒకటేమిటి ఎన్ని చమత్కారాలుండాలో అన్ని చమత్కారాలూ ఆ పిల్లలో వున్నాయ్. లేడీస్‌తో పరిచయమే మహద్భాగ్యంగా భావించేవాళ్ళు మామూలుగా ఉండే పెళ్ళయిన ఆడవాళ్ళతో మాట్లాడుతూ పొంగిపోతుంటాడు. రావు మాత్రం అలా కాదు. పెళ్ళికాని సుందరాంగుల వదనారవిందాన్ని మాత్రమే చూసి ఆనందించాలని ఎప్పుడూ కలలు కనేవాడు. అదే అతని హాబీ! అతని ఆశలు ఫలించి ఆరు నెలల క్రితమే ఆ ఆఫీసుని దేవేంద్రుని కొలువుచేసింది భైరవి. అప్పటివరకూ ఆఫీసులోని అదివరకటి ఆడంగులను ఆ నలుగురిని మాత్రమే చూసి, చూసి విసిగివేసారిన అందరికీ, స్వాతిజల్లుకోసం ఎదురు చూస్తున్న ముత్యపుచిప్పలా, చిరుకప్పలా, అందాల కుప్పలా కనిపిస్తోంది భైరవి. అయితే అవి చూపులవరకు పరిమితమై ఆనందిస్తుండేది. కానీ, రెండేళ్ళనుంచి ఆఫీసులో చేరిన బ్రహ్మచారి భానుమూర్తి మాత్రం ఏనాడూ ఆ నలుగురు ఆడంగులనూ, అందరూ చూస్తున్నట్లు అదోలా చూడ్డంగానీ, మాట్లాడిగానీ ఎరుగడు. తలవంచుకొని తన పనేదో తాను చేసుకుపోతుండేవాడు. ఇలాంటి శుభలక్షణ లక్షితుడైన భానుమూర్తి ఈ బిగువైన యౌవనంలోని భైరవిచే వీక్షింపబడి, తానూ

వీక్షిస్తూ, పెదవుల నాట్యాన్ని (మాటలు) పెద్దపెట్టున మొదలెట్టాడంటే! ఇది మామూలు విషయమా! కానేకాదు. చాలా విపరీతమైన విషయం. అందుకే ఆ షాక్ నుంచి తట్టుకోలేక బయటకు వచ్చాడు.

ఆ ఆఫీసుకు ఎదురుగానే అహోబిలం హైక్లాస్ హోటల్ ఉంది. హైక్లాస్ హోటలంటే పేరుకు మాత్రమే! ఒక చిన్న రేకుల షెడ్డులో ఉంది. అయితేనేం కాఫీ మట్టుకు చాలా హైక్లాస్‌గానే ఉంటుంది, ఆ ఆఫీసులో వాళ్ళకు మాత్రం. అసలా హోటల్ కూడా ఆ ఆఫీసువాళ్ళ మీదనే ఆధారపడి బతుకుతోంది. ఆ ఆఫీసువాళ్ళు కూడా ఆ హోటల్ మీదనే ఆధారపడి బతుకుతున్నారు. దాదాపుగా అందరికీ అందులో ఖాతాలున్నాయి. ప్రతి ఫస్టుకూ జమేస్తుంటారు. రావుకు మాత్రం ఖాతా లేదు. తన హోదాకు భంగమనీ, భైరవిలాంటి భామల ముందు లోకువనీ, తనవైపు కన్నెత్తికూడా చూడరనీ భయం. తన దర్జాలకు మాత్రం విరివిగా ఖర్చుపెట్టే రావుకు తన ఇంటి చుట్టూ ఉన్న అంగళ్ళలో అప్పులూ, అద్దెబకాయిలూ, ఎక్కువే. ఇంట్లో ఇల్లాలికీ, పిల్లలకీ చింపిరి గుడ్డలూ, చీదర తిండ్లూ ఏర్పాటుచేస్తూ, తాను మాత్రం సమాజంలో డిగ్నిఫైడ్‌గా కనిపించేందుకు షోకులూ, కులాసాలు సాగిస్తుంటాడు. నేటి సమాజంలో ఇలాంటివారెందరో!

అహోబిలం హోటల్లో కుర్చీలో చేరబడ్డ రావును చూసిన వెంటనే ప్రొప్రయిటరే స్వయంగా వచ్చి "ఈ రోజు స్పెషల్ స్వీటు బాంబే హల్వా! తెమ్మంటారా?" అన్నాడు ఆప్యాయంగా.

"ఇవాళ స్వీటొద్దుగానీ, హాట్ కాఫీ ఇవ్వు స్ట్రాంగ్‌గా" అన్నాడు రావు చిరాగ్గా. ఆవేళ ఆయన మూడ్సు బాగా లేవని గ్రహించిన ప్రొప్రయిటర్ అహోబిలం హాట్ కాఫీ తనే చేసి తెచ్చి ఇచ్చి, క్యాషు బాక్సు చేరాడు. వేడి వేడి కాఫీని స్వీడు స్వీడుగా తాగుతూ, ఆలోచిస్తున్నాడు.

ఇంతలో అరవయ్యో పడిలో పడ్డాయన గొడుగు ముడిచి, చేత బట్టుకొని లోపలికి వచ్చి ఈ నాగభూషణరావుకు ఎదురుగా కూర్చున్నాడు. సర్వరు రాగానే ముందుగా మూడు గ్లాసుల నీళ్ళు తెప్పించుకొని తాగాడాయన. ఆ తరువాత టిఫెన్‌కు ఆర్డరిచ్చాడు.

"అబ్బబ్బ! ఇస్ అబ్బబ్బ! ఏం పిల్లలో ఏమోగానీ ప్రాణాలు తోడేస్తున్నాడు!" అంటూ లోపలే అనుకోబోయి పైకే అనేశాడాయన.

ఆయన నాగభూషణరావును బాగా ఆకర్షించాడు. అందాకా చిరాగ్గా ఉన్న రావుకు ఈయన్ను పలకరించాలనిపించింది.

"ఇంత ఎండలో ఎక్కణ్ణించి వస్తున్నారు, పాపం పెద్దవారు కూడాను!" అంటూ సంభాషణ కదిపాడు రావు.

"ఎండయినా తప్పదు. వానయినా తప్పదు. గుడివాడ నురంచి వచ్చాను. మావాడికోసం," అంటూ ఆయన కండువాతో ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాడు.

"ఈ వయసులో, ఈ మండు వేసవిలో కూడా మీ వాడికోసం వచ్చారంటే మీకు, మీ వాడిపట్ల ఉన్న పుత్రవాత్సల్యం చాలా చెప్పుకోదగ్గది సుమండీ" ఏదో కాస్త కాలక్షేపంగా మాటల్లోకి దింపాడు రావు.

పొగడ్తలంటే గిట్టని ఆయన కొంచెం సేపు మౌనం పాటించి "ఇంతకూ తమరెవరో చెప్పారు కాదు", అన్నాడాయన.

"అదుగో ఆ ఆఫీసులో హెడ్ గుమాస్తాను," అంటూ ఆ ఆఫీసు వైపు చెయ్యి చూపించాడు.

"ఆ! ఆ ఆఫీసులోనేనా మీరు పనిచేయడం. అయితే మావాడు మీకు తెలిసే ఉండాలే!" అన్నాడాయన ఆదుర్దాగా.

"ఎవరు?" అడిగాడు రావు.

"భానుమూర్తి!" అన్నాడాయన.

"ఆ! భానుమూర్తా! నాకెందుకు తెలీదు. నా దగ్గరేగా అతను పనిచేయడం. మీరింకా ఆఫీసులోకి వెళ్ళలేదా?" అడిగాడు రావు ఆనందంగా.

"లేదండీ! స్టేషన్ నుంచి నేరుగా రిక్షాలో ఇక్కడ దిగాము. బాగా నీరసంగా ఉన్నందున, ముందు కాస్త ఏమన్నా తినాలనిపించి వచ్చాను," అని అంటూండగానే టిఫెన్ తెచ్చాడు సర్వర్.

"మీరు కూడా తీసుకోండి!" అంటూన్న మాటల్ని మధ్యలోనే నిలుపుతూ వద్దని సైగ చేశాడు నాగభూషణరావు.

"అయితే మావాడు మీకు బాగా తెలుసన్నమాట!" టిఫిన్ తింటూ అన్నాడాయన.

"బాగా తెలియడమేమిటండీ! అతను మా ఆఫీసులో చేరిన రెండేళ్ళనుంచీ అతనినీ, అతని చేష్టల్నీ బాగా ఎరుగుదును. మీకు ఏం కావాలన్నా చెప్పగలను," ఆసక్తి కనపరిచాడు రావు. పొద్దుట్నుంచీ ఎవరెవరికి? ఎలా? యుద్ధకాండ నడిపించాలా అని ఆలోచిస్తున్నా అర్థంకాక అలమటిస్తుంటే ఇప్పటికి ఈ అవకాశం అందివచ్చింది. దాన్ని సద్వినియోగం చేసుకోకపోతే, ఆనాటికి ఇహ ఆశ వదులుకోవాల్సిందే! అంతేకాదు భానుమూర్తి యందు తనకున్న పగను తీర్చుకుందుకు అందివచ్చిన సదవకాశంగా భావించాడు. ఎలాగైనాసరే భానుమూర్తికీ, భైరవికీ ఎడబాటు కలిగించాలని ఉద్దేశపడ్డాడు. దానికి తగినట్లుగానే అతని తండ్రే తనకు తారసిల్లడం తన అదృష్టంగా భావించాడు. తాను భానుమూర్తీ, భైరవిల ప్రేమాయణం గురించి అతి భయంకరంగా ఈయనకు చెప్తాడు. అప్పుడు

## రాజశేఖర్ బులపాటం

తమిళ చిత్రాలని రీమేక్ చేయడంలో వెంకటేష్, రాజశేఖర్ మొదట్లో ఉంటారు. అయితే ఇటీవల ఈ పని వల్ల రాజశేఖర్ చేతులు కాల్చుకుంటున్నారని ఆయన సన్నిహితులే చెబుతున్నారు. తమిళంలో ఇటీవల విడుదలైన 'ఆంజనేయ' చిత్రాన్ని రాజశేఖర్ 80 లక్షలు పెట్టి రీమేక్ హక్కులు కొన్నాడు. కానీ ఆ చిత్రం విడుదలై ఫెయిలయింది. అంతేగాక తెలుగులో తీసిన 'విలన్' సినిమా కూడా తమిళంలో బాక్సాఫీసు వద్ద బోల్తా పడిందే. కానీ రాజశేఖర్ ఇష్టపడే ఆ చిత్రం రీమేక్ హక్కులు కొన్నాడట.



## శిల్పాశెట్టికి తలవంపులు

నటి శిల్పాశెట్టికి ప్రస్తుత కాలం అంతబాగా ఉన్నట్లులేదు. బెదిరించి దౌర్జన్యంగా కొంతమంది డబ్బులు వసూలు చేశారన్న నిందారోపణతో ఆమె కుటుంబ సభ్యులపై చార్జిషీటు దాఖలైందట. కానీ శిల్ప మాత్రం "ఇదంతా కుట్ర. మా ఉన్నతిని ఓర్వలేని కొంతమంది చేసిన కుతంత్రమే" నంటూ రాజకీయ నాయకులు చెప్పిన డైలాగులే వల్లిస్తూ ధీమాగా తిరుగుతోంది.



ఆయన అతని మీద మండిపడి, ఆ ఉద్యోగానికి రాజీనామా అయినా చేయిస్తాడు. లేదా? అతనికి వెంటనే మరో పిల్లతో వివాహమన్నా జరిపిస్తాడు. ఈ దెబ్బతో భానుమూర్తి పీడ విరగడవుతుంది అన్న ఆశతో, ఆయనతో సంభాషణను పొడిగించ సాగాడు. టిఫిన్ కాగానే, కాఫీకి ఆర్డరిచ్చాడాయన, కాఫీ రాగానే, కొంచెం కాఫీ తాగమని రావును బలవంతం చేసి, తాగించాారాయన. తన జేబులోని వక్కపొడిని కూడా రావుకు ఇస్తూ, తాను కాస్త నోట్లో వేసుకున్నాడు.

"ఈ విషయం లోకులకు చెప్పుకునేట్లు లేదు. నాలో నేను ఇముడ్చుకునేట్లు లేదు." అన్నారాయన చమరుస్తున్న కళ్ళతో.

"ఏ విషయమండీ?" ఆసక్తిగా అడిగాడు రావు.

"అదే మా భానుమూర్తి విషయమే! తల్లిలేని పిల్లాడనీ, ఒక్కడే కొడుకనీ, అతిగారాబంగా పెంచానా! ఎంతో కష్టపడి చదివించానా! ఇంతవాణ్ణి చేసి, అడ్డమైన వాళ్ళందరి కాళ్ళావేళ్ళా పడి, ఎలాగోలా ఈ ఉద్యోగంలో వేయించానా. వాడికేమాత్రమన్నా జ్ఞానముందీ! పోనీ కనీసం జాలన్నా ఉందీ. నేను ఏనాడో రిటైరైనానా! నాదా పించను జాబు కాదాయే. నా జీవితం ఎలా తెల్లారాలనీ వీడి ఉద్దేశం. నాకో మాయరోగం మొదటినుంచీ, ఉన్న ఊరినీ, ఇంటినీ విడిచి మరోచోట ఉండలేను. కొన్నాళ్ళకన్నా మా ఊరే ట్రాన్స్‌ఫర్ కాకపోతుందా అని ఆశించి, చేర్పించాను. రెండేళ్ళయినా అతీగతీ లేదు. వాడు కూడా ఆ దిశగా ప్రయత్నిస్తున్నట్లు కనపడడు. ఏమిటోలే నాయనా కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుందని, మింగా లేక కక్కాలేక చస్తున్నాననుకోండి," విషయమంతా వెళ్ళగక్కి, ఊపిరి గట్టిగా పీల్చి వదిలాడు.

"ఇంతకూ అతనేం చేశాడంటారు?" హుషారుగా అడిగాడు రావు.

"ఇంతకన్నా ఏం చేయాలంటారు? గడచిన ఆరు నెలలుగా ఉత్తరం ముక్కన్నా రాయలేదు. మనియార్డరూ చేయలేదు. ఏమనాలి వాణ్ణి? మనిషా? పశువా?" కొంచెం కోపంగానే అన్నారాయన.

"దుర్మార్గుడు! అదా సంగతి. అందుకే.. ఇక ఏమాత్రం సందేహం లేదు," అని రావు ఒకసారి కుర్చీలోంచి లేచి మళ్ళీ కూర్చున్నాడు ఒళ్ళు విరుచుకొని.

"ఏమిటా సంగతి?" అదుర్దాగా అడిగారాయన.

"చెప్పమంటారా?" పోజు పెట్టి అన్నాడు రావు.

"ఇంకా సందేహమేందుకండీ! చెప్పండి," తొందర చేశాడు.

"ఇంకేముందండీ! మీవాడు దానివల్లో పడ్డాడు. దానివల్లో పడ్డవాడు మిమ్మల్ని మర్చిపోక ఏం చేస్తాడు? అతగాడికి అదే స్వర్గమయి


పై వారమే ప్రారంభం.....

మహిళా లోకానికి మరో కొత్త శీర్షిక!

ఎంబ్రాయిడరీ & స్టిచింగ్

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో గత 38 వారాలుగా 'ఫ్యాషన్ డిజైన్' శీర్షికని నిర్వహించిన ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రీమతి పొట్లూరి మంజుల త్వరలో మరో కొత్త శీర్షిక 'ఎంబ్రాయిడరీ & స్టిచింగ్' పాఠకులకు అందజేస్తారు. పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు ఇస్తారు. గతంలో లాగే ఉత్తమ ప్రశ్నని పంపిన పాఠకులకి ప్రతి వారం ఒక డ్రెస్ ఉచిత బహుమతిగా అందజేస్తారు.

ఎంబ్రాయిడరీ & స్టిచింగ్‌పై పాఠకులు తమ ప్రశ్నలని ఈ క్రింది చిరునామాకి పంపగలరు.

శ్రీమతి పొట్లూరి మంజుల, అమేజాన్ బొటిక్,
శ్రీ దుర్గా భవానీ కాంప్లెక్స్, సత్యం థియేటర్ ఎదురుగా,
అమీర్‌పేట, హైదరాబాదు - 500 016



పోయింది. ఆఫీసు పని కూడా అంతంత మాత్రంగానే చేస్తున్నాడు. ఇలాగే కొన్నాళ్ళు సాగితే మేనేజర్‌కే రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఏదో కాస్త దయాదాక్షిణ్యాలు కలవాణ్ణి కనుక, హెడ్ క్లర్కునైనా చూసీ చూడనట్లు ఊరుకున్నా ఇన్నాళ్ళూ. ఇక ఏమాత్రం సహించేది లేదు. పెద్దవార్ని, తండ్రిని ఇంత ఇబ్బంది పెడ్తాడా? ట్రాన్స్‌ఫర్ అయినా చేయిస్తాను.. మీరు చెప్పండి ఏం చేయించమంటే అది చేయిస్తాను," తనకు అతని మీద ఉన్న కసిని వెళ్ళగక్కాడు రావు.

"ఆ! అంతటివాడయ్యాడా?" విస్తుపోయాడాయన.

"మీలాంటి అమాయకులున్నంతకాలం, ఎంతవాళ్ళయినా అవుతారు. ఇలాంటివాళ్ళ వల్లనే, ఎన్నో ఆఫీసులు అప్రతిష్ఠపాలైనాయి. అవుతున్నాయి. ఛీ!ఛీ!" ముసలాయనకు భానుమూర్తి మీద ఇంకొంచెం కోపం రగిలేందుకు హెచ్చు స్థాయిలో అన్నాడు మరోసారి ద్వేషభూషణరావు అవతారం దాల్చి రావు.

"ఆరు నెలల క్రితమే కొత్తగా చేరింది లేండి కంప్యూటర్ ఆపరేటర్‌గా. పేరు భైరవి. ఆ పిల్ల చాలా మంచిదండీ. ఎంతో వినయవిధేయతలు కలది. సంప్రదాయం, సంస్కారం కలిగిన కుటుంబంలోంచి వచ్చిన పిల్లండీ. వంచిన తల ఎత్తకుండా, నడుం వంచి, ఆఫీసు వదిలేదాకా కష్టపడి పనిచేస్తుందండీ. అలాంటి ఉత్తమురాలిని, అమాయకురాలిని మీవాడు ఏ మత్తుమందో జల్లి వల్లో వేసుకున్నాడు. ఆఫీసులో ఏనాడూ నోరెత్తని ఆ పిల్ల, అతనితో సరసప్రసంగాలు చేయడం నా చెవులారా విన్నా! కావాలంటే మీరుకూడా ప్రత్యక్షంగా చూద్దురుగాని. ఎలాగూ వస్తున్నారుగా!" అన్నాడు కుర్చీలోంచి లేస్తూ రావు.

ఇద్దరి బిల్లూ కలిపి ఆయనే చెల్లించాడు. ఇద్దరూ ఆఫీసు సమీపానికి చేరగానే దూరం నుంచే ఆఫీసు కిటికీలోంచి, భైరవినీ, భానుమూర్తినీ ఆయనకు చూపించాడు నాగభూషణ రావు. సరిగ్గా అదే సమయంలో వాళ్ళిద్దరూ చాలా దగ్గరగా ఉండి నవ్వుకుంటూ ఏదో మాట్లాడు



100% AYURVEDIC PRODUCT
గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకముతో
ఇబ్బంది పడుతున్నారా?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు
క్యాప్‌జైమ్
చూర్ణము


జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము,
ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక
రకములైనటువంటి అతి ఉత్తమమైన
ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.
ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన
ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు
మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కొ.
పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్: 2424133.

కుంటున్నారు. ఆ దృశ్యాన్ని చూసిన భానుమూర్తి తండ్రి క్షణం కూడా అక్కడ నిలువలేక వెంటనే నాగభూషణరావు వైపు తిరిగి

"నాకు కొంచెం ఊళ్ళో పనుంది. ఆ పని చూసుకొని మావాడి రూమ్‌కు వెళ్తాను. నేనిప్పుడు ఇందరి ముందూ వాళ్ళిద్దరిమధ్యగా వెళ్ళి మాట్లాడ్డం బాగోదు. మీరు చేసిన సహాయానికి కృతజ్ఞుడను. వస్తాను. వాడి పెళ్ళి నే చేయిస్తాను," అంటూ వెనక్కి తిరిగి వెళ్ళాడాయన.

తన పాచిక పారినందుకు శకునిలా నవ్వుతూ, శనిలా నిదానంగా ఆఫీసులోకి వెళ్ళాడు ద్వేషభూషణరావు.

* * *

సరిగ్గా వారం రోజుల తరువాత, భానుమూర్తి సెలవు పెట్టి స్వగ్రామం వెళ్ళాడు. అతను వెళ్ళిన నాలుగు రోజుల తరువాత భైరవి ఆఫీసులో అందరికీ తన పెళ్ళి శుభలేఖలు పంచుతూ, నాగభూషణరావు దగ్గరకు కూడా వచ్చి, శుభలేఖ ఇచ్చింది. ఆ శుభలేఖనందుకున్న రావు ముందు సంతోషించాడు. భానుమూర్తి లేని సమయం చూసుకొని, అతనిని కాకుండా మరెవర్నో పెద్దలు నిర్ణయించిన సంబంధం చేసుకుంటోందనుకొని. అయితే, శుభలేఖలో భానుమూర్తి పేరు చూసి బావురుమని ఏడ్చాడు లోలోపల.

"తప్పకుండా మా మ్యారేజ్‌కీ, డిన్నర్‌కూ రండి!" అంది భైరవి.

"ఆశ్చర్యంగా వుందే!" అన్నాడు.

"ఏమిటది?" అడిగింది.

"అదే మీ మ్యారేజ్! మాటమాత్రమన్నా ఎవరూ అనుకోలేదు. ఎలా నిర్ణయించుకున్నారా! అని."

"ఓ! అదా! మా వివాహానికి ముఖ్యంగా మీరే బాధ్యులు."

"అంటే?"

"ఏముందీ? భానుమూర్తిగారి ఫాదర్ వచ్చినప్పుడు మేమిద్దరం ప్రేమించుకున్నామని చెప్పారట. దానికాయన సంబరపడిపోయి, మా వాళ్ళతో సంప్రతించి మా పెళ్ళి ఖాయం చేసుకొని మరీ వెళ్ళారు. ఆదినుంచీ పెళ్ళొద్దు మొర్రో అంటున్న భానుమూర్తిగారు నన్ను చేసుకుంటానని చెప్పగానే, అప్పటివరకూ కృంగిపోతున్న వాళ్ళ నాన్నగారు ఒక్కసారిగా పొంగిపోయి మా పెళ్ళికి ఒప్పుకున్నారు. ఈ విధంగామా పెళ్ళికి మధ్యవర్తిగా కూడా వ్యవహరించారుకనుక మీరు పెళ్ళికి తప్పక రావాలి సుమా! వస్తానూ" అంటూ ఛంగు ఛంగున చలాకీగా గెంతుకుంటూ వెళ్ళింది భైరవి.

అంతే, ఆక్షణమే. అప్పుడే. ద్వేషభూషణరావుకు చమటలు పట్టసాగాయి. చేతిలోని శుభలేఖ కూడా తడిసిపోతోంది. ఏమేమో అయిపోతున్నాడు. ఇది చూసిన ఆఫీసువాళ్లంతా అర్జంటుగా ఆయన్ను హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళి జాయిన్ చేశారు.

* * *

"ఇప్పుడెలా ఉంది!" అడిగాను నాగభూషణరావు గారి దగ్గర కూర్చొని.

"ఇతరుల భోగభాగ్యాలనూ, కులమతాలనూ, వారి తెలివితేటల్నీ, వారు సుఖపడుతున్న తీరునూ చూసి, వాళ్ళందరిలాగే నేను ఉండలేని స్థితికి పరితపిస్తూ అందరినీ అనవసరంగా ద్వేషిస్తుంటే, హార్టుఎటాక్ వస్తుందనీ, అలాకాక అందరి శ్రేయస్సు కోరుతూ, అందరినీ ప్రేమిస్తూ చేతనయిన సాయం చేస్తుంటే, మన హార్టు అందరినీ ఎట్రాక్ట్ చేసి, మంచివాడన్న పేరొస్తుందనీ గ్రహించాను. ద్వేషించడమే ధ్యేయంగా పెట్టుకొని, అందరిచేతా ద్వేషభూషణ రావునని పించుకుంటూ జీవించడం కన్నా, జీవితాన్ని చాలించడమే మేలని అనుకున్న నన్ను వారించి, ఆగిపోబోయిన నా గుండెను తిరిగి ఆడేలా చేసిన ఈ సిస్టర్‌కు ఎలా కృతజ్ఞత చెప్పాలో తెలీకుండా ఉంది," అంటూ నా పక్కనే ఉన్న నర్సువైపు చూసి చేయెత్తి నమస్కరించాడు. ఏమిటన్నట్లుగా ఆమెవైపు చూశాను.

"స్వార్థం ఉండడంలో తప్పులేదు. కానీ ఇతరులను ద్వేషించే స్వార్థం అనారోగ్యాన్నిస్తుంది. అన్నిటికన్నా త్యాగం గొప్పది. ఇతరుల సేవలో ఆనందముందీ, ఆరోగ్యముంది. నిజానికి నేనూ పెళ్ళిచేసుకోవచ్చు, అందరిలా పిల్లల్ని కనవచ్చు. సుఖంగా సంసారం సాగించవచ్చు. అందరూ అలానే అనుకుంటే అనారోగ్యవంతుల్నీ, దీనులనూ, అనాథలనూ, ఆదుకునేదెవరు? అందుకే నేను వాటిని కోరకుండా ఉండిపోయాను," అంది ఎంతో ఉత్తేజకరంగా ఆ నర్సు.

"మీకు వీరూ, వీరి జీవితం ముందే తెలుసా?" అడిగాను.

"భైరవి నా చెల్లెలు. ఈయన్ను గురించి అంతా చెప్పింది. ఇంట్లో పెళ్ళాం బిడ్డల్ని పస్తులు పడుకోబెట్టి, తనకందని సుఖంకోసం ఇతరుల జీవితాల్లో జోక్యం చేసుకుంటూ, విలువైన కాలాన్ని దుర్వినియోగం చేసుకొనేవారికి ఎప్పటికైనా ఇటువంటి దుర్గతి తప్పదు. ఉన్నదాన్లో తృప్తిగా ఉండే వాళ్ళ ఆరోగ్యం ఎప్పుడూ నిలకడగా ఉంటుంది. అత్యాశ లతో అనుక్షణం ఆవేశాలకు లోనయ్యే వారికి అనర్థాలూ, అనారోగ్యాలూ ఎప్పుడూ వెన్నంటే ఉంటాయ్ అంటూ ఆయనకు చెప్పాను.

చివరి క్షణంలో ఆయన స్పందించారు. ఇక ఆయన ఆరోగ్యం కుదుటపడినట్లే. రేపే డిశ్చార్జి చేస్తామని డాక్టర్‌గారు చెప్పారు," అంది ఆ నర్సు సంతోషంగా.

"ఇప్పుడెలా ఉంది?" అంటూ డాక్టర్‌తోపాటుగానే లోపలికి వచ్చిన భానుమూర్తి, భైరవిలను చూశాను.

"చిలుకా గోరింకల్లా చిరకాలం వర్ధిల్లాలని మీ ఇద్దర్నీ ఆశీర్వదిస్తున్నాను," అంటూ బెడ్ మీంచి లేచి కూర్చున్నాడు నాగభూషణరావు. అదే ఐ మీన్ ద్వేషభూషణరావు.

*